ప్రజల మాట ప్రగతి బాట

గజ్వేల్ నియోజకవర్గం

# కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

**ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీరవీందర్**

జగదేవ్‌పూర్, నవంబర్ 21 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీరవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని పీటీవెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ కల్పనాస్వామి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ఓటేస్తే గోసపడతామన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొండపోచమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్ లక్ష్మణ్‌రాజ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.



జగదేవ్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న దేవీరవీందర్, నాయకులు



కాంగ్రెస్ యూత్ వింగ్ జిల్లా నాయకుడు సమీర్‌కు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

గజ్వేల్ అర్బన్, నవంబర్ 21 : సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్సీ సంతోష్‌గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు, యూత్ వింగ్ నాయకుడు సమీర్ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి మంత్రి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'దేవుడే రా.. కేసీఆర్' సీడీ ఆవిష్కరణ



పాటల సీడీని ఆవిష్కరిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, నవంబర్ 21 : 'దేవుడే రా.. కేసీఆర్ మన తెలంగాణకు' అనే పాటను మంగళవారం గజ్వేల్‌లో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై రూపొందించిన పాట చాలా అద్భుతంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గాయకుడు, నిర్మాతను అభినందించారు. మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన అడ్వకేట్ చెన్‌రాజ్ పాండు నిర్మాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎర్రవల్లి సర్పంచ్ మొండి భాగ్యాభిక్షపతి, ఎంపీటీసీ ధనలక్ష్మీకృష్ణ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రచన, గానం సత్యనారాయణరెడ్డి, నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

# అందరి నోట ఒకే మాట.. జై కేసీఆర్



6వ వార్డులో ప్రచారం చేస్తున్న పాతూరి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, కౌన్సిలర్ రజిత

గజ్వేల్ అర్బన్, నవంబర్ 21 : అందరి నోట వెంట ఒకే మాట.. జై కేసీఆర్, మళ్లీ కేసీఆరే సీఎం అవుతారని ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారని మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని 6వ వార్డులో కౌన్సిలర్ బబ్బూరి రజితతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణాన్ని సీఎం కేసీఆర్ అద్భుతంగా అభివృద్ధి చేశారన్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలే గజ్వేల్‌లో జరిగిన అభివృద్ధిని వివరిస్తున్నారని, మళ్లీ కేసీఆర్‌కే ఓటు వేస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా 6వ వార్డులో ఫైర్‌స్టేషన్, రింగురోడ్డు, షాదీఖానా, ఎక్సైజ్ కార్యాలయం, క్రిస్టియన్ భవన్, ఎస్సీ ఫంక్షన్ హాల్, ఏటిగడ్డ కిష్టాపూర్ ఆర్‌అండ్ఆర్ కాలనీని నిర్మించామని తెలిపారు. మౌలిక వసతులు పటిష్టంగా ఉండడంతో వివిధ ప్రాంతాల వారు గజ్వేల్‌లో నివాసం ఏర్పర్చుకుంటున్నారన్నారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మతిన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌కు లక్ష మెజార్టీ ఖాయం



కుకునూరుపల్లిలో ద్విచక్ర వాహనదారుడిని ఓటు అభ్యర్థిస్తున్న ప్రభాకర్‌రెడ్డి తదితరులు

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 21 : గజ్వేల్‌లో కేసీఆర్ లక్ష మెజార్టీతో గెలువడం ఖాయమని కుకునూరుపల్లి ఇన్‌చార్జి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవీరవీందర్ అన్నాడు. మంగళవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. కొన్ని పార్టీలు ఎన్నికలు వచ్చినప్పుడే కనబడుతాయని, ఎప్పుడు ప్రజల్లో ఉండేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు సద్గుణారవీందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ శంకర్, బీఆర్ఎస్ నాయకులు నర్సింహులుగౌడ్, ఉమర్‌ఖాన్, అజార్, రవి, నరేశ్, యాదయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



దేవీరవీందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన హమాలీలు

## బీఆర్ఎస్‌కు జైకొట్టిన హమాలీలు

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 21 : కుకునూరుపల్లి మండలం రాయవరం గ్రామానికి చెందిన హమాలీ కార్మికులు బీఆర్ఎస్‌కు జైకొట్టారు. ఆదివారం కాంగ్రెస్‌లో చేరిన హమాలీలు మంగళవారం సర్పంచ్ పావనీకనకరాజు, గ్రామ ఇన్‌చార్జి, కొండపోచమ్మ డైరెక్టర్ లక్ష్మణ్‌రాజు ఆధ్వర్యంలో దేవీ రవీందర్ సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం అయితే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్‌లో చేరినవారు కుక్కల శ్రీనివాస్, గణపురం అశోక్, గులం శ్రీశైలం, అత్కూరి కనకయ్య, రాములు, రాజయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రీశైలం, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ నర్సింహులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, కొండస్వామి పాల్గొన్నారు.



గజ్వేల్ 2వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మహిళా విభాగం నాయకురాళ్లు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 21 : మల్లన్నసాగర్ ఆర్‌అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్‌లో గులాబీ జోష్ ఊపందుకున్నది. మంగళవారం పల్లెపహాడ్ సర్పంచ్ రజితాగోవింద్, ఉపసర్పంచ్ లలితానాగరాజు, మాజీ జడ్పీటీసీ లక్ష్మీరాములు, నాయకులు నంద్యానాయక్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని అన్ని వీధుల్లో తిరుగుతూ సీఎం కేసీఆర్‌కే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌అండ్ఆర్ కాలనీ ప్రజలంతా కేసీఆర్‌వైపే ఉన్నారన్నారు. పెండింగ్ పనులు పూర్తి కావాలంటే మళ్లీ కేసీఆరే సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో చింతకింది కనకయ్య, మాజీ సర్పంచ్ సంతోషామల్లేశం, డాక్టర్ నర్సింహులు, కీసరి నరేశ్, కొమ్ము నరేశ్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

**మహిళా విభాగం ఆధ్వర్యంలో..**

గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో మహిళా విభాగం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 2వ వార్డులో కౌన్సిలర్ బాలమణీశ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అరుణాభూపాల్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు చాట్లపల్లి మంజుల ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి సీఎం కేసీఆర్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు లీలావతి, కల్యాణ్‌కర్, స్రవంతి, యాదమ్మ పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్‌కే మా మద్దతు..**

ములుగు, నవంబర్ 21 : రానున్న ఎన్నికల్లో అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌కే మా మద్దతు ఉంటుందని నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ అన్నారు. నాయీబ్రాహ్మణులు ములుగులో బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషాను కలిసి సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జుబేర్‌పాషా మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం అధికార ప్రతినిధి జాలిగామ విద్యాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, మండలాధ్యక్షుడు చెన్నయ్య, రాష్ట్ర నాయకులు రాచమల్ల వెంకటేశ్ పాల్గొన్నారు.



గజ్వేల్ అర్బన్ : పల్లెపహాడ్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



జుబేర్‌పాషాకు మద్దతు పత్రాలు అందజేస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

జగదేవ్‌పూర్, నవంబర్ 21 : గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల ఆర్థికాభివృద్ధికి రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ కృషి చేస్తున్నదని క్లబ్ అధ్యక్షుడు కుక్కల బాబుగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు కోసం భవనాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబానికి భరోసా ఉంటుందన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా రోటరీ క్లబ్ పని చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జగదీశ్వర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.